RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 11 బుధవారం సంపుటి : 29 సంచిక : 132



2 లో

జగన్ పొదిలి పర్యటనను ఖండించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## కేంద్ర పరిశీలన బృందం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జూన్ 10): కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సక్రమంగా సద్వినిగం చేసుకోవాలని కేంద్ర పరిశీలన బృందం తెలియజేసింది. మంగళవారం మండలంలోని పలు ప్రాంతాలలో కేంద్ర పరిశీలన బృందం పర్యటించింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులను వారు పరిశీలించారు. మండలం లోని నర్సాయపాలెం, గురిజేపల్లి, బోయలపల్లి తదితర ప్రాంతాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా అమలైన పనులను వారు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సంబంధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కూలీలతో మాట్లాడుతూ సక్రమంగా వేతనాలు అందుతున్నాయా లేదా సక్రమంగాపనులు జరుగుతున్నాయా సంబంధితఅధికారులతో ఇబ్బందులు ఉన్నాయా అంటూ వారిని అడిగి తెలుసుకున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంటేనే రైతాంగానికి మేలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటన్నింటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. నీటి తొట్టెలు కానీ పశువుల షెడ్డులు గాని ప్రతి ఒక్కటి పథకంలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పలు ప్రాంతాలలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద బొయలపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో డ్వాక్రా మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో నిర్వహించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తున్నారా లేదా అంటూ ఆయన వారిని ప్రశ్నించారు. నూతనంగా లోన్లు పొందినవారు సక్రమంగా వాటిని ప్రభుత్వానికి అందజేస్తున్నారా లేదాఅని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో వారికి కావలసిన సదుపాయాల గురించి ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని గతంలో తాము తీసుకున్న డ్వాక్రా రుణాలను సక్రమంగా వినియోగించుకోనడమే కాక ప్రతినెల నిర్ణీత సమయంలోనే 2 లో

# హింస,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో తీర్పు వెలువరించిన జడ్జి

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్10): మండలంలోని గిద్దలూరు అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె భరత్ చంద్ర మంగళవారం పలు కేసులలో తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా బాలికను అట్లకాడతో వాతలు పెట్టి హింసించిన కేసులో కృష్ణం శెట్టిపల్లి గ్రామానికి చెందిన నిందితురాలు మౌనికకు ఒకరోజు మొత్తం కోర్టులో నిలబడి ఉండేలా శిక్ష విధించడంతో పాటుగా బాలికకు 5000 నష్టపరిహారం చెల్లించే విధంగా తీర్పునిచ్చారు. మరో కేసులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురికి పదివేల రూపాయల జరిమానా విధించారు. వీరిలో ఒకరికి ఆరు నెలల పాటు లైసెన్సు తాత్కాలికంగా రద్దు పరుస్తూ తీర్పునిచ్చారు. ఇద్దరికి ఐదు రోజులపాటు జైలు శిక్ష, మరో ఇద్దరికి మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు ఇవ్వడం జరిగింది.

# టౌన్ లో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



## - రూ.1,97,000 ల అపరాధ రుసుము విధింపు

అగ్నిన్యూస్,మార్కాపురం (జూన్10): పట్టణంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 36 బృందాలుగా విడిపోయి సుమారు 1351 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో విద్యుత్ మీటర్ లేకుండా అనధికారికంగా వాడుతున్న 13 మందిపై డైరెక్ట్ టాపింగ్ కేసులు రాయడం జరిగింది. విద్యుత్ సర్వీసు ఉండి కూడా అదనపులోడు వినియోగిస్తున్న 30 మందిపై అడిషనల్ లోడ్ కేసులు, ఒక కేటగిరి ఉండి మరియొక కేటగిరిలో వాడుతున్న వారిపై మాల్ ప్రాక్టీ కేసులు రాయడం జరిగింది. మొత్తము 58 కేసులకు గాను ఒక లక్ష 97 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి పి ఈ ఒంగోలు ఉషారాణిల ఆధ్వర్యంలో మార్కాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సియా నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం, గిద్దలూరు, యర్రగొండపాలెం వివిధ మండలాల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ పొదిలి పర్యటనను ఖండించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మొదటి పేజి తరువాయి ...**

అగ్నిన్యూస్,పొదిలి(జూన్10): 11 న పొదిలి పొగాకు బోర్డులో జగన్ పర్యటనను శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మంగళవారం ఖండించారు. అమరావతి మహిళలను వేశ్యలుగా కించపరిచిన వ్యక్తులకు కనీసం ఖండించని వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, పొదిలి ప్రాంతానికి వచ్చి ఏం ఉద్ధరిస్తాడని ఈ ప్రాంత సమస్యలు ఎప్పుడైనా పట్టించుకున్నాడా అని ఎద్దేవా చేశారు.పొగాకు గిట్టుబాటు ధర కోసం రైతులతో మాట్లాడడానికి వస్తున్న జగన్ పర్యటనను ఖండిస్తున్నామని శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజి తరువాయి ...**


చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ప్రాంతాల్లో పాడి సంపద అధికంగా ఉందని, డ్వాక్రా మహిళలకు కేవలం వారికి సంబంధించి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే పాల కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర సభ్యులకు తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో అతి తక్కువ లోనే విద్యాభ్యాసం ఉందని మహిళలకు కుట్టువిద్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే నియోజకవర్గ కేంద్రమైన మేజర్ పంచాయతీలో అమలు చేస్తే పలువురికి స్వాంతన చేకూరుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని మహిళలు కోరారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను పొందాలని ఈ సందర్భంగా కేంద్ర బృందం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు దిశ జాయింట్ డైరెక్టర్ ఉమేష్ కుమార్ రామ్, అకౌంట్ ఆఫీసర్ జీఎస్ రావత్, ఎన్ఆర్ఈజీఎస్ కమిషనర్ షణ్ముఖ కుమార్, డ్రామా పిడి జోసెఫ్ కుమార్, లతోపాటు ఎంపీడీవో శ్రీనివాసరావు,ఏపీడి నిర్మలాదేవి, ఏపీవో కుందూరు లక్ష్మిరెడ్డి, ఉపాధి ఏపీవోలు కే నాగేశ్వరరావు, శైలజ, సిబ్బంది టీఏలు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## కాటంరాజు ఆలయ పరిధి నిర్ణయం,నూతన రహదారి ఏర్పాటుకు డి ఎఫ్ ఓ కి కమిటీ వినతి



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్ 10):శ్రీ వేణుతల కాటమరాజు ఆలయ పరిధి ఏ మేరకు ఉంటుందో సర్వే జరిపి తీర్మానించాలని, వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు వచ్చే రోజులు ముందున్నందున ఇప్పుడున్న గుండంచర్ల దారిలో ఆలయం కు వెళ్ళే దారి మూసుకుపోతుందని , వివిధ శాఖల అధికారుల సమన్వయంతో కొత్తగా దారిని ఏర్పాటు చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం మార్కాపురం డి ఎఫ్ ఓ కి విన్నవించారు. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ తగు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ రేంజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కమిటీ చైర్మన్ గుమ్మా గంగ రాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ లకు తెలిపారు. అంతకు ముందు రేంజి కార్యాలయంలో డి ఆర్ ఓ నాగరాజు తదితర అధికారులతో చర్చించడమైనది.



## శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర ఆలయంలో వారాహి నవరాత్రులు

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్10): పట్టణంలో వెలసి ఉన్న శ్రీ జగదంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 26 నుంచి జూలై 4 తేదీ వరకు 9 రోజులు పాటు అమ్మవారి ఆలయంలో వారాహి నవరాత్రులు నిర్వహించ నున్నట్లు ఆలయ అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ తెలిపారు.వారాహి అమ్మవారు హిందూ మతంలో అమ్మవారి శక్తి రూపాలలో, సప్త మాత్రుకలలో ఒకరనీ, దశమహ విద్యలలో ఒకరుగా ఈమెను లక్ష్మీదేవి స్వరూపంగా కూడా భావిస్తారనీ తెలిపారు. ఈ అమ్మవారి దీక్ష చేయడం వల్ల శత్రువుల మీద సులభంగా విజయం సాధించవచ్చునని అలాగే,ఆరోగ్యం, నరదిష్టి,చెడు దిష్టి వాటి నుండి రక్షణ పొందటం కూడా వారాహి పూజ ద్వారా సాధ్యం అవుతుందనీ అన్నారు. వ్యాపార,వివాహం,ఉద్యోగం ప్రయత్నాలు, వృత్తిలో విజయం సాధించడానికి వారాహి అమ్మవారి ఆశీర్వాదాలు రక్షణ కల్పిస్తాయనీ కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని వారాహి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ వారాహి నవరాత్రులలో అమ్మవారికి ఉదయం పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజ, సాయం కాలంలో వారాహి సహస్రనామ కుంకుమార్చన, అలాగే అమ్మవారికి ప్రత్యేకంగా కనకధారా స్తోత్రం పారాయణం ఏకాదశ హారతులు, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలు జరుగుతాయని కావున అందరూ వచ్చి వారాహి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.పూజకి కూర్చునే వాళ్లు ముందుగా సంప్రదించాలని తెలిపారు.అలాగే గోత్ర నామాలు చెప్పడం జరుగుతుందని మరిన్ని వివరాలకు వేలూరి ఆంజనేయ శర్మ 9542436169, 8328583464 ను సంప్రదించాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బదిలీపై వెళ్తున్న ఎస్టీఓకు సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్10): సబ్ ట్రెజరీ అధికారి కృష్ణ బదిలీపై జిల్లా ట్రెజరీ కార్యాలయమునకు వెళ్ళుచున్నందున మార్కాపురం మండల ,పెద్దారవీడు పంచాయతీ కార్యదర్శులు, మార్కాపురం మండల పరిషత్ సిబ్బంది, డివిజనల్ పంచాయతీ అధికారి సిబ్బంది ఎం .గురవయ్య లు కలసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ సంఘం నాయకులు ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసు మాట్లాడుతూ సబ్ ట్రెజరీ అధికారిగా ఉద్యోగుల ఎన్నో సమస్యలను కృష్ణ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించే వారని అభినందనలు తెలియజేశారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న కంభం ఆల్ఫా హైస్కూల్ బాలిక మొహసిన్










అగ్నిన్యూస్,కంభం(జూన్10): ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదవ తరగతి పరీక్షల్లో 500 ల మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రకటించారు. అందులో భాగంగా ప్రకాశంజిల్లా కంభం పట్టణంలోని ఆల్ఫా హైస్కూల్ పదవతరగతి పరీక్షల్లో 594/600 ల మార్కులు సాధించిన షేక్. మొహసిన కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తమ చేతుల మీదుగా షైనింగ్ అవార్డు,షైనింగ్ మెడల్, 20000 వేల రూపాయల చెక్కు అందించారు. ఈ కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అధికారి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జిల్లా జనసేన నాయకులు షేక్ రియాజ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్10): ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెంబర్ 36 ప్రకారం రూ 21000, రూ. 24500 లు వేతనాలు పెంచాలని ,షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .రిటైర్మెంట్ బెనిఫిట్స్ , ఎక్స్ గ్రేషియ రూ. 7 లక్షలు, దహన సంస్కారాలకు రూ. 20000 జీఓలు వెంటనే జారీ చేయాలని అన్నారు. రిటైర్మెంట్ అయిన,చనిపోయిన, అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని,ఆప్కాస్ ను రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని ఆయన అన్నారు. చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, కార్మికుల రక్షణ భద్రత కనీస సౌకర్యాలు సకాలంలో అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెలోకి వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, జి హరి కృష్ణ, పి సలాం ఖాన్, ఎం సి హెచ్ అల్లూరయ్య, ఎంచెన్నకేశవులు, రషీద్, టి శ్రీను, మరియదాసు, శేషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జిల్లా, రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్10): దర్శిలో జరుగు జిల్లా మహాసభలను, ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ దర్శిలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి అవసరమని అన్నారు. ఈ జిల్లా మహాసభల్లో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత సంజీవని అయినా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేసేలా తీర్మానం చేస్తామని అన్నారు. నిర్వాసితులకు పక్క గృహాలు, రావలసిన ప్యాకేజీలు వెంటనే చెల్లించే విధంగా తీర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాధం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున,సీపీఐ నాయకులు తిరుమలయ్య,వై వెంకట శివయ్య, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శాఖా గ్రంధాలయ ఆవరణలో నేడు చదరంగ పోటీలు

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్10): యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు శాఖా గ్రంధాలయ ఆవరణలో బుధవారం ఉదయం 9 గంటలకు చదరంగ పోటీలు జరుగునని సంస్థ వ్యవస్థాపకులు సయ్యద్ ఫరూఖ్ తెలిపారు. ఈ పోటీల్లో ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాలని, పూర్తి వివరాలకు క్రింది చరవాణి నెంబర్ ను 6303663787 సంప్రదించాలని తెలిపారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పలువురికి జైలు శిక్ష

ఎస్ఐ రవీంద్రారెడ్డి

అగ్నిన్యూస్,బేస్తవారిపేట(జూన్10): మండల పరిధిలో మంగళవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఐదుగురుని గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె భరత్ చంద్ర డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన అయిదు గురిలో ముగ్గురికి 10,000 రూపాయలు చొప్పున జరిమానా విధించడంతో పాటు ఒకరికి రెండు రోజులు,మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించారు. అలాగే ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు నడపకుండా లైసెన్స్ ను రద్దు చేస్తూ న్యాయమూర్తి ఈరోజు తీర్పు వెల్లడించారు.







## జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### యర్రగొండపాలెం మండల వైసిపీ కన్వీనర్ ఏకుల ముసల రెడ్డి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్10): రైతన్నకు అండగా పొదిలి టౌన్ నందు పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి పొదిలి వస్తున్న సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండల వైసీపీ ముఖ్య నాయకులు,ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,రైతులు,బూత్ కన్వీనర్లు,సచివాలయ కన్వీనర్లు,గృహసారదులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు,వైసీపీ అభిమానులు అందరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యర్రగొండపాలెం మండల వైసీపీ కన్వీనర్ ఏకుల ముసల రెడ్డి కోరారు.శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ యర్రగొండపాలెంలోని తన క్యాంప్ కార్యాలయం నుండి బుధవారం ఉదయం 6:30 నిమిషాలకు బయలుదేరుతారని అనంతరం పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్ద యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అయిదు మండలాల వైసీపీ శ్రేణులతో కలిసి ఉదయం 7 గంటలకు భారీ ర్యాలీగా పొదిలి పొగాకు వేలం కేంద్రానికి బయలుదేరుతారనీ తెలిపారు.



## మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ టపా ఖాదర్ వలీ బదిలీ

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్10):గిద్దలూరు మున్సిపాలిటీ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న షేక్ టపా ఖాదర్ వలీ ని మార్కాపురం మున్సిపాలిటీకి బదిలీ చేశారు.ఈ మేరకు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఇప్పటివరకు ఎవరిని నియమించలేదు.

## ఎస్బీఐ ఆధ్వర్యంలో రైతు సదస్సు






అగ్ని న్యూస్, గిద్దలూరు (జూన్ 10):గిద్దలూరు మండలం కొత్తపల్లి గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంక్ గిద్దలూరు మెయిన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొంబాయి కార్పొరేట్ సెంటర్ నుండి ఏజీఎం ముఖేష్ కుమార్ సింహ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ముఖేష్ కుమార్ సింహ మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్లు అగ్రి లోన్లను ఉపయోగించుకొని ముందుకు పోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సీతారామారావు, అగ్రి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, గిద్దలూరు వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జూలై నుంచి టీడీపీ కొత్త ప్లాన్..!



(అగ్ని ప్రతినిధి, అమరావతి)టీడీపీ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. వచ్చే జూలై 1 నుంచి గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. దీనికి సంబంధించి పక్కా ప్రణాళికను ఇప్పటికే రూపొందించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏడాది పూర్తయిన నేపథ్యంలో పాల నా పరంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు చేసిన మేళ్లు, సంక్షేమం, అభివృద్ధి వంటి అనేక అంశాలను ప్రజలకు వివరించను న్నారు. ప్రజల పరంగా పార్టీ హవా తగ్గకూడదన్న వ్యూహాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రతి విషయంలోనూ పార్టీని ప్రజలకు కనెక్షన్ కలిపి ఉంచేలా నిర్ణయం తీసుకున్నారు.

## ఏంటి లక్ష్యం..?

పాలనపరంగా ఏడాది పూర్తయినప్పటికీ.. పార్టీ అధినేత చంద్రబాబు ఆశిస్తున్న స్థాయిలో ప్రజల నుంచి ప్రభుత్వంపై రియాక్షన్ ఉండడం లేదు. నిజానికి చంద్రబాబు ఇప్పటికేచేయించిన సర్వేల్లో 80 శాతం సంతృప్తి ఉందని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో నాయకులకు అంతే మొత్తంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉందన్న విషయం తరచుగా చర్చకు వస్తోంది. దీనివల్ల పై స్థాయిలో ఎంత చేసినా.. రేపుఎన్నికల సమయానికి ఇబ్బందులు తప్పవన్న అంచనాలు ఉన్నాయి. ప్రధానంగా ఎన్నికల వరకు వేచి చూడకుండా.. ఇప్పటి నుంచి మురికి కడుక్కునే ప్రయత్నాలు చేస్తున్నారు.దీనిలో భాగంగానే సంక్షేమ పథకాలపై అసంతృప్తి ఉన్నవారిని, పథకాలు అందని వారిని కూడా గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలకు-ప్రజల మధ్య గ్యాప్ పెరుగుతున్నదన్న సంకేతాలు బలంగా వస్తున్న నేపథ్యంలో ఈ గ్యాప్‌ను సాధ్యమైనంత త్వరగా తగ్గించేందుకు కూడా ప్రభుత్వం పరంగా పార్టీ ఈ చర్యలకు నడుంబిగించింది. వాస్తవానికి క్షేత్రస్థాయిలో చంద్రబాబుకు ఉన్న పేరు గ్రాఫ్ పరంగా చూసుకుంటే పెరిగింది. కానీ, ఎన్నికల విషయానికి వస్తే..చంద్రబాబును చూసి వేసే వారికంటే.. కూడా నాయకులను చూసి ఓటేసేవారు పెరుగుతారన్న అంచనా ఉంది.ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలను యాక్టివ్ చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే గడపగడపకు కార్యక్రవాన్ని విజయంవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. గడఎగడపకు తిరిగే నాయకులు.. కేవలం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే కాకుండా.. తమ నియోజకవర్గం పరిధిలో ఏడాది కాలంలో చేసిన ప్రగతిని కూడా వివరించాలనేది ప్రధాన కాన్సెప్ట్. అదేవిధంగా ప్రజలతో తమకు ఉన్న సంబంధాలను మెరుగు పరిచేందుకు కూడా దీనిని వినియోగించుకోనున్నారు. మొత్తంగా జూలై 1 నుంచి రాష్ట్రంలో కొత్త మార్పు దిశగా టీడీపీ అడుగులు వేయనుందన్నది పార్టీలో చర్చసాగుతోంది.

స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1: ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్
చివరి తేది : 29 జూలై 2025
పరీక్ష తేది :
13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022

KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)



SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent

Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830




FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION

TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS



WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential



MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students

Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT

CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org

RK అగ్నిన్యూస్ The Power Of Truth
11 బుధవారం , జూన్ 2025







తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)